ONE FAMILY, ONE VISION, ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

# 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించిన జిడికె-11 ఇంక్లైన్ సింగరేణీయులకు నాహృదయపూర్వక అభినందనలు



ప్రియమైన శ్రీ ______________________________

వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి, ఈ ఏడాది 1మిలియన్ టన్నుల (10.14 లక్షల టన్నులు) మైలురాయిని అధిగమించిన జిడికె-11 ఇంక్లైన్ సింగరేణీయులకు నాహృదయపూర్వక అభినందనలు. ఇందులో ముఖ్యంగా కంటిన్యూయస్‌మైనర్ ద్వారా 6.27 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించి జాతీయ స్థాయిలోనే సరికొత్త రికార్డును సృష్టించడం మనకెంతో గర్వకారణం. ఇందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి, మరియు సహాయ సహకారాలు అందించిన మీ కుటుంబ సభ్యులకు, కార్మిక నాయకులకు, తదితరులకు నా కృతజ్ఞతలు.

నేడు సింగరేణిలోనే కాదు, దేశవ్యాప్తంగాకూడా భూగర్భగనుల ఉత్పత్తి సామర్థ్యం క్రమంగా వెనుకడుగు వేస్తున్న తరుణంలో మీరు ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. జిడికె-11 గని చరిత్రలో మీరు మరొకసారి సరికొత్త అధ్యాయాన్ని సువర్ణాక్షరాలతో లిఖించారు. సమిష్టికృషితో భూగర్భగనులలోనూ లక్ష్యాలు అధిగమించవచ్చని, లాభాలు తేవచ్చని నిరూపించారు. గని ఉత్పత్తి లక్ష్యం 8.9 లక్షల టన్నులుకాగా మీరు 10.14 టన్నుల బొగ్గును ఉత్పత్తిచేయటమేకాక సుమారు 45 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించటం హర్షణీయం. మీ యొక్క కృషి ఇతర భూగర్భగనులకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకం, ఆచరణీయం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

అత్యాధునిక భూగర్భమైనింగ్ టెక్నాలజీలైన కంటిన్యూయస్‌మైనర్, బ్లాస్టింగ్‌గ్యాలరీ విధానాలు మీ గనిలో విజయవంతంగా అమలు జరుగుతున్నాయంటే దీనికి కారణం మీయొక్క సమిష్టికృషి, అంకిత భావం, పట్టుదల దీక్షాదక్షతలే అని నా నమ్మకం.

మీరు సాధించిన ఈ విజయంపై వ్యక్తిగతంగా కలిసి ప్రతి ఒక్కరిని అభినందించాలనుకున్నాను. కాని, సమయాభావం వల్ల ఈ లేఖద్వారా ఈ ఆనందాన్ని మీతో పంచుకుంటున్నాను. ఈ ఏడాది లక్ష్యాల సాధనలోకూడా మీ కృషి ఇలాగే కొనసాగాలని, తోటి భూగర్భగనులకు ఆదర్శంకావాలని ఆశిస్తూ అభినందనలతో....



భవదీయుడు

(సుతీర్థ భట్టాచార్య)

అధ్యక్షులు మరియు నిర్వాహక సంచాలకులు